యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మెట్‌పల్లి: పట్టణంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శిస్తున్న కళాశాల ఉపన్యాసకులు, పోలీసులు, విద్యార్థులు

వెల్గటూర్: జగదేవ్‌పేటలో మత్తు పదార్థాలు వాడొద్దని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు, ఎస్ఐ ఉమాసాగర్

- జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం
- వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన

మెట్‌పల్లి/పెగడపల్లి/వెల్గటూర్/ రాయికల్/ కోరుట్ల, జూన్ 26: జిల్లా వ్యాప్తంగా బుధవారం విద్యా సంస్థలు, పోలీసులు, వివిధ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఆయాచోట్ల అవగాహన ర్యాలీలు చేపట్టారు. మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కాగా, మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పెగడపల్లి ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్ఐ జాడి రామకృష్ణ, ప్రిన్సిపాల్ సుంకరి రవి, ఉపాధ్యాయుడు మనోజ్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. వెల్గటూర్ మండలం జగదేవ్‌పేట ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఐ ఉమాసాగర్ మాట్లాడుతూ, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రణతి జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, ఏఎస్ఐ దేవేందర్, ప్రిన్సిపాల్ శివప్రసాద్, ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ రఘుపతి, విద్యార్థులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐ కిరణ్‌కుమార్, కళాశాల డైరెక్టర్ హరిప్రియ, అంజయ్యగౌడ్, ప్రిన్సిపాల్ నాగరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తాయి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

జగిత్యాల, జూన్ 26: మాదక ద్రవ్యాలు జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తాయని అదనపు కలెక్టర్ రాంబాబు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఐడీవోసీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత సన్మార్గంలో నడవాలని సూచించారు. మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు లేదా ఆబ్కారీ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, అదనపు డీఎంహెచ్‌వో శ్రీనివాస్, జిల్లా సంక్షేమాధికారి వాణిశ్రీ, ఎక్సైజ్ సీఐ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, సీనియర్ సిటీజన్ ఫోరం అధ్యక్షుడు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి సాహు మహరాజ్‌కు నివాళి

జగిత్యాల రూరల్, జూన్ 26: మండలంలోని ధర్మారం గ్రామంలో బుధవారం ఛత్రపతి సాహు మహరాజ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆకుతోట వెంకటరమణ రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గోస్కుల గంగాధర్, లింగారెడ్డి, సమరసత జిల్లా గౌరవాధ్యక్షుడు కనికరం లచ్చన్న, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత
- ఎంపీడీవోలతో సమీక్ష

ఎంపీడీవోలతో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, జూన్ 26: గ్రామాల్లో పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సూచించారు. జగిత్యాల జడ్పీ కార్యాలయంలో బుధవారం ఆమె ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులతో పాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా చూడాలన్నారు. మండలాల అభివృద్ధిలో భాగస్వాములైన ఎంపీడీవోలకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారిని సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రఘువరన్, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్ట్ పోయినది

★ బూస హరికృష్ణ తండ్రి: లక్ష్మీనారాయణ, నివాసం: ఇ.నెం. 7-37/2, కొత్తపల్లి (హ) మా ఇంటి నుండి కరీంనగర్‌కు బైక్ పై వెళ్ళుచుండగా పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెం. H2029312, దొరికిన వారు సంప్ర. సెల్: 77949 66063.
NTK-319937

NAME CHANGE

★ I, BANUKA JAMUNA @ KERITHI GANGAJAMUNA, H.No. 2-1-88, Jagtial T.G. Before Marriage KERITHI GANGAJAMUNA After Marriage changed my Name as BANUKA JAMUNA W/o SRINIVAS.
NTK-319938

NAME CHANGE

★ Racha Krithvik S/o Rahul H.No. 9-5-20, Opp: New Busstand Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist, My Name was changed as Racha Harshith S/o Rahul.
NTK-319869

PASSPORT LOST

★ Tejavath Ramesh S/o Chandru R/o Muccharla Gambhiraopet mandal Rajanna Sircilla Dist, my pass port No. L7315284 Lost travelling from Kamareddy to Linganapet any one find Please call me 9573790533.
NTK-319870

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

విద్యార్థుల ప్రతిభ

పెగడపల్లి, జూన్ 26: పెగడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈవో శ్రీనివాస్, పీడీ రమేశ్ పేర్కొన్నారు. ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశానికి గానూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబర్చిన 10 మంది బాలురు, ముగ్గురు బాలికలు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు.

అధ్యక్షుడిగా రవీందర్

పెగడపల్లి, జూన్ 26: మున్నూరు కాపు సంఘం మండలాధ్యక్షుడిగా రాజారాంపల్లికి చెందిన సాయిని రవీందర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ ఉత్తర్వులు జారీ చేశారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

ఇబ్రహీంపట్నం, జూన్ 26: వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. మండలంలోని డబ్బా, వర్షకొండ, కోమటికొండాపూర్, ఎర్దండి, మూలరాంపూర్, బర్లిపూర్, వేములకుర్తి, తిమ్మాపూర్, గోదూర్, ఇబ్రహీంపట్నం, కోజన్‌కొత్తూరు గ్రామాల్లో 28 మంది లబ్ధిదారులకు బుధవారం ఆయన కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ఆప్యాయంగా పలుకరించి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వర్షాలు కురుస్తున్నందున ఇంటితో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, జడ్పీటీసీ కంఠం భారతి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, నాయకులు నేమూరి సత్యనారాయణ, మామిడి చిన్నారెడ్డి, తుక్కారాం, జగన్‌రావు, కంఠం రమేశ్, కొప్పుల శ్రీను, దాసరి రాజన్న, బట్టు శేఖర్, బాశెట్టి నర్సయ్య, సున్నం సత్యం, నోముల రంజిత్‌రెడ్డి, పురుషోత్తం, జేడీ సుమన్, రమేశ్, రెబ్బటి సాగర్, చిన్న రాజన్న, గంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- యువత భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు
- ఎస్పీ అశోక్‌కుమార్

కొడిమ్యాల: ఎస్పీ అశోక్‌కుమార్‌ను సన్మానిస్తున్న జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ ప్రభాకర్

జగిత్యాల కలెక్టరేట్/కొడిమ్యాల, జూన్ 26: యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు అవగాహన ర్యాలీ తీశారు. ర్యాలీని కొత్త బస్టాండ్ వద్ద ఎస్పీ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నాచుపల్లిలోని జేఎన్‌టీయూలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు దృష్టి పెడుతూ పెడదారి పట్టకుండా చూడాలన్నారు. జగిత్యాలను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, నాచుపల్లి జేఎన్టీయూ ప్రిన్సిపాల్ ప్రభాకర్, డీఎస్పీ రఘుచందర్, జగిత్యాల టౌన్, రూరల్, మల్యాల సీఐలు వేణుగోపాల్, కృష్ణారెడ్డి, నీలం రవి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, మల్యాల ఎస్ఐ సందీప్, ఎస్ఐలు, ఎక్సైజ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు రాకుండా చూడాలి

రాయికల్, జూన్ 26: ముంపు ప్రాంతాల్లో వరద నీటితో ప్రజలు ఇబ్బందులు పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ సెంటర్, ప్రభుత్వ పాఠశాలతో పాటు పట్టణంలోని చెరువు, ముంపు ప్రాంతాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అల్లీపూర్ గ్రామ పంచాయతీలో రికార్డులు, హరితహారం నర్సరీని పరిశీలించారు. మొక్కలకు నీళ్లు పోసి సంరక్షించాలని అధికారులకు సూచించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లల హాజరు పట్టిక, ఆహార మెనూ, పోషకాహార పంపిణీ గురించి టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, గడికోట ఎంపీపీస్ స్కూల్‌ను తనిఖీ చేశారు. స్కూల్‌లో విద్యార్థులకు యూనిఫామ్స్ వెంటనే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. టాయ్‌లెట్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే, రాయికల్ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, చెరువులను పరిశీలించారు. వరద నీరు ఇండ్లల్లోకి వెళ్లకుండా పెద్ద డ్రైనేజీని నిర్మించాలని అధికారులను ఆదేశించారు. బోర్నపల్లిలో ఇసుక డంపును పరిశీలించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, డిప్యూటీ సీఈవో రఘువరన్, తహసీల్దార్ మహ్మద్ ఖయ్యూం, ఎంపీడీవో, ఎంపీవో, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీల బలోపేతానికి సహకారం

- నాబార్డ్ హైదరాబాద్ రీజినల్ డీజీఎం శ్రీనివాసులు
- పెగడపల్లి, నంచర్ల పీఏసీఎస్‌ల సందర్శన
- కార్యకాలపాలపై ఆరా.. సేవలపై సంతృప్తి

సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డ్ డీజీఎం శ్రీనివాసులు

పెగడపల్లి, జూన్ 26: ప్రాథమిక సహకార సంఘాల బలోపేతానికి సంపూర్ణంగా సహకరిస్తామని నాబార్డ్ హైదరాబాద్ రీజినల్ డీజీఎం బొల్ల శ్రీనివాసులు అన్నారు. సంఘాల్లోని సభ్యులు గోదాంలు, రైస్‌మిల్లుల ఏర్పాటు, వ్యాపారాలు చేసుకునేందుకు ముందుకువస్తే ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. బుధవారం ఆయన పెగడపల్లి, నంచర్ల సహకార సంఘాలను సందర్శించారు. పెగడపల్లి, నంచర్ల సొసైటీల ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, గోదాంను పరిశీలించారు. సంఘాల కార్యకలాపాలపై ఆరా తీశారు. రైతులకు అందిస్తున్న సేవలు బాగున్నాయని ప్రశంసించా రు. సొసైటీల చైర్మన్లు వోరుగంటి రమణారావు, మంత్రి వేణుగోపాల్‌ను అభినందించారు. పెగడపల్లి కేడీసీసీ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంకు సీఈవో సత్యనారాయణరావు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నుంచి ఇప్పటి వరకు ₹3,841 కోట్ల విలువైన వివిధ రకాల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. అందులో ₹2 వేల కోట్ల పంట రుణాలు అందించామని చెప్పారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కేడీసీసీకి 71 బ్రాంచీలు, 36 ఏటీఎంలు, 7.60 లక్షల మంది కస్టమర్లు ఉన్నారని, 2024-25లో రైతులకు ₹1590 కోట్ల పంట రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో నాబార్డు ఉమ్మడి జిల్లా ఏజీఎం జయప్రకాశ్, జీఎం ప్రభాకర్‌రెడ్డి, బ్యాంక్ మేనేజర్ మహిపాల్‌రెడ్డి, ఎఫ్‌వో అర్జున్, విండో సీఈవోలు గోపాల్‌రెడ్డి, మధు, సిబ్బంది రాజేశ్వరరావు, సాయి, అనిల్, హైమద్, దామోదర్, రాజు ఉన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

కోరుట్ల రూరల్/కథలాపూర్, జూన్ 26: ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో ఆనంద్‌కుమార్ హెచ్చరించారు. కోరుట్ల మండలం నాగులపేట గ్రామ శివారులో ఇటీవల రెవెన్యూ, మైనింగ్ అధికారులు స్వాధీనం చేసుకున్న ఇసుక డంపులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అక్రమంగా ఇసుక, మద్యం దుకాణాలకు వేలం పాట నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పైడిమడుగు గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన 10 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. అలాగే, కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లి శివారులోని వాగును ఆర్డీవో పరిశీలించారు. వాగులో నుంచి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో కోరుట్ల పట్టణానికి తరలిస్తుండడంతో అధికారులతో చర్చించారు. వాగు సమీపంలో కందకాలు తవ్వి అటువైపు వాహనాలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. తహసీల్దార్లు ఇట్యాల కిషన్, ముంతాజిబొద్దీన్, ఎంపీడీవో రామకృష్ణ, ఆర్ఐలు రాజేందర్‌రావు, రాహుల్, మైనింగ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మహిళా శక్తి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేయాలి

జగిత్యాల రూరల్, జూన్ 26: మహిళా శక్తి కార్యక్రమం ద్వారా వివిధ యూనిట్ల ఏర్పాటుకు గ్రామ సమాఖ్య సభ్యులు, ఐకేపీ సిబ్బంది కృషి చేయాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ విజయలక్ష్మి సూచించారు. పట్టణంలోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం మహిళ శక్తి క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్లు, హోంఫుడ్ యూనిట్లు, మిల్క్ అవుట్ లెట్ కేంద్రాలు, పెరటి కోళ్ల పెంపకం, కుట్టు కేంద్రాలు, తదితర యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డీపీఎం వెంకటేశ్, ఏపీఎం గంగాధర్, డీఎంజీ దేవయ్య, స్త్రీనిధి మేనేజర్ రాణి, సమాఖ్య అధ్యక్షురాలు సత్తవ్వ, కార్యదర్శి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కథలాపూర్, జూన్ 26: లయన్స్‌క్లబ్ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంజీవ్‌రెడ్డి, కార్యదర్శిగా ఎల్లాల ప్రతాప్‌రెడ్డి, ట్రెజరరీగా గడ్డం శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్లు చిద్ర సురేశ్, గంధ్ర దిలీప్‌రావు, ప్రతినిధులు మామిడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అల్లె పరమేశ్వర్, జగదీశ్వర్‌రెడ్డి, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపిక పోటీలు

రాయికల్, జూన్ 26: క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశానికి బుధవారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో గంగాధర్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన బాలబాలికలు ఈనెల 28న జగిత్యాలలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాఘవులు, శ్రీనివాస్, పీడీలు కృష్ణప్రసాద్, గంగాధర్ కాజ్ గోపాల్, సుజాత పాల్గొన్నారు.

పంటల సాగుపై అవగాహన కలిగి ఉండాలి

గొడిసెలపేటలో రైతులకు విత్తన శుద్ధిపై అవగాహన కల్పిస్తున్న డీఏవో వాణి

వెల్గటూర్, జూన్ 26: వానకాలం పంటల సాగుపై రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి వాణి సూచించారు. వెల్గటూర్, ఎండపల్లి మండలంలోని పలు గ్రామాలను బుధవారం ఆమె సందర్శించారు. ఎండపల్లి మండలం గొడిసెలపేటలో మహిళా రైతులకు విత్తన శుద్ధిపై అవగాహన కల్పించారు. రెండు మండలాల్లోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఏఈవో వినోద్, రైతులు పాల్గొన్నారు.

మందు తాగితే స్టఫ్ ఫ్రీగా ఇవ్వాల్సిందే

- జగిత్యాలలో కాంగ్రెస్ చోటా లీడర్ వీరంగం
- పర్మిట్ రూం నిర్వాహకుడిపై దాడి

పర్మిట్ రూం నిర్వాహకుడిపై దాడికి పాల్పడుతున్న మందు బాబు

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 26: 'నేను లోకల్. నేను మందు తాగుతుంటే ఫుడ్ ఫ్రీగా ఇవ్వాలి. లేదంటే నీ దుకాణాన్ని చిటికెలో పీకేస్తానంటూ' జగిత్యాలలో ఓ కాంగ్రెస్ చోటా లీడర్ వీరంగం చేశాడు. పర్మిట్ రూం నిర్వాహకుడిపై దాడికి దిగాడు. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ చోటా లీడర్ పసుపులేటి పుల్లయ్యతోపాటు సామల్ల శేఖర్ బైపాస్ రోడ్డులో ఓ వైన్ షాపులో మద్యం కొనుగోలు చేసి, పక్కనే ఉన్న పర్మిట్ రూంలోకి వెళ్లారు. 'నేను లోకల్. మందు తాగుతుంటే ఫుడ్ ఫ్రీగా ఇవ్వాలి' అంటూ పర్మిట్ రూం నిర్వాహకుడు కుంట రాకేశ్‌ను ఆ ఇద్దరూ బెదిరించారు. ఫుడ్ ఫ్రీగా ఇచ్చేందుకు రాకేశ్ నిరాకరించడంతో అతనిపై దాడికి దిగారు. కత్తితో బెదిరించారు. ఈ విషయమై రాకేశ్ జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, ఘటనకు సంబంధించి సీసీ కెమెరాలో రికార్డయిన ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

అదనపు కలెక్టర్‌గా రఘువరన్

కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న అదనపు కలెక్టర రఘువరన్

జగిత్యాల, జూన్ 26: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా జడ్పీ డిప్యూటీ సీఈవో రఘువరన్‌ను నియమిస్తూ బుధవారం సాయంత్రం కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, కలెక్టర్ సత్యప్రసాద్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.

బేస్‌మెంట్ కూల్చి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కోరుట్ల, జూన్ 26: బీడీ కార్మికుల కోసం ఖరీదు చేసిన స్థలంలో నిర్మించిన బెస్‌మెంట్‌ను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం మున్సిపల్ కమిషనర్ తిరుపతికి బీడీ కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఇక్కడ సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు చెన్న విశ్వనాథం, ముక్రం, సుతారి రాములు, వెన్న మహేశ్, దేవదాసు, తదితరులున్నారు.

తాతమ్మ బోనాల పండుగ

మల్లాపూర్, జూన్ 26: మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం తాతమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు ఆకుతోట రాజేశ్, మర్రిపల్లి సత్తమ్మ, మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి, శాలివాహన సంఘం మండలాధ్యక్షుడు మర్రిపల్లి మల్లయ్య, వీడీసీ అధ్యక్షుడు సంగ గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఓవైసీ వ్యాఖ్యలపై నిరసన

జగిత్యాల, జూన్ 26: పార్లమెంట్‌లో పాలస్తీనాకు జై అన్న ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని పార్లమెంట్ సభ్యుడిగా తొలగించాలని భారత సురక్ష సమితి నాయకులు డిమాండ్ చేశారు. పార్లమెంటులో ఓవైసీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం భారత సురక్ష సమితి నాయకులు జగిత్యాల తహసీల్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు ఏసీఎస్ రాజు, కాశీనాథం, పోచమల్లు, గంగాధర్, దేవరజం, ప్రభాకర్, మల్లికార్జున్, శ్రీనివాస్, గంగారాం, సత్యనారాయణ, మహేశ్, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ చేయాలి

జగిత్యాల రూరల్, జూన్ 26: జిల్లాలో బెస్ట్ అవైలెబుల్ పథకం కింద చదువుకుంటున్న విద్యార్థులకు పాఠశాలల యాజమాన్యాలు డబ్బులు చెల్లిస్తేనే పాఠ్యపుస్తకాలు ఇస్తామంటున్నారని మాలమహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు చిత్తరి ప్రభాకర్ పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

మేడిపల్లి, జూన్ 26: భీమారం మండల కేంద్రానికి చెందిన ద్యావనపెల్లి విజయ్, దామెర లక్ష్మి, బోయిని కొండయ్య ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబసభ్యులను బుధవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ ఉపాధ